

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,10 నవంబర్ 2025

8 పేజీలు


# బీసీ అంటేనే టిడిపి

- భవన నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్రమదానం చేశారు. రూ.3కోట్లతో జరుగుతున్న గౌడ,శెట్టిబలిజ కళ్యాణ మండప స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆదివారం కార్మికులతో కలిసి పనిచేశారు.పారపట్టి ఇసుక, కంకరను గమేళాల్లో వేసుకుని నెత్తి మీద పెట్టుకొని మిల్లర్లో వేశారు. కాంక్రీట్ పనుల్లోనూ పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా పనిచేశారు. కొద్దిసేపు కార్మికులతోనూ మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో1.50కోట్లుమంజూరై మొదటి స్లాబు పనులు జరిగాయి అన్నారు.వైసిపి ప్రభుత్వం లో రూపాయి ఖర్చు,అర బస్తా సిమెంట్ పని నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానేకళ్యాణ మండప నిర్మాణ పనులు మొదలుపెట్టి పూర్తిచేసే బాధ్యత నాదంటూ మాట ఇచ్చానని నేడు మాట నిలుపుకునేలా కూటమి ప్రభుత్వం మూడు కోట్లు నిధులు మంజూరు చేయడంతో మళ్లీ పనులు మొదలయ్యాయన్నారు. బీసీ అంటేనే టిడిపి టిడిపి అంటేనే బీసీ అన్నారు.4 దశాబ్దాల నుండి ఉన్న 34 శాతం బీసీల స్థానిక

- తరువాయి 2లో..

## పశ్చిమ గోదావరి జిల్లా

# దాతృత్వానికి మారుపేరు

- జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి
- తణుకులో దివ్యాంగుల భారీ ఆత్మీయ సమ్మేళనం





**తణుకు,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరిజిల్లా అంటేనే దాతృత్వానికి మారు పేరు అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. డాక్టర్ పీఎన్ఎస్ కిరణ్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు కమ్మ కల్యాణ మండపంలో నిర్వహించిన దివ్యాగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడారు.ఫౌండేషన్ ఛైర్మన్ బొల్లా సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ స్నేహితుడి పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి దివ్యాంగులకు వెన్నంటి ఉంటూవారిఅవసరాలను తీర్చుతూఎన్నోసేవా కార్యక్రమాలు చేపడుతున్నసతీష్‌సేవా కార్యక్రమాలను ఆమెకొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు సేవ చేయాలనేలక్ష్యంతో వారికి కృత్రిమ అవయవాలు అందించడంతోపాటు వారి అవసరాలు తీర్చుతూవారి కాళ్లపై వారు నిలబడేలా సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రస్తుత యువత,

- తరువాయి 2లో..

## గుర్తు తెలియని మృత శిశువుకు అంత్యక్రియలు చేసిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** అనాథ శవాలకు అంత్యక్రియలు చేసే యల్లా శ్రీనివాస్ అందరికి సుపరిచితుడు. తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి గ్రామంలో మగ శిశువు మృతదేహన్ని తాడేపల్లిగూడెం రూరల్ పోలీసులు గుర్తించారు.శిశువునితాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం శవ పంచనమానిర్వహించారు.అనంతరం మృత దేహాన్ని తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్‌కి చెందిన హెడ్ కానిస్టేబుల్ యల్లాశ్రీనివాస్ గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి, మరోసారి తనదాతృత్వాన్ని

- తరువాయి 2లో..

## హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు మృతి







**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు గండేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.ఆర్.కె శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగబాబులు తెలిపారు.కాకినాడ జిల్లాగండేపల్లిమండలం రామన్న పాలెంలో వరికోత యంతాన్ని వ్యాన్‌పై తీసుకువెళ్తున్న క్రమంలో 11కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో దానిలో ఉన్న ఇద్దరికి విద్యుత్ ఘాతం తగిలి ఈ ప్రమాదం సంభవించినట్లు చెప్పారు. ఈ ఘలనలో

- తరువాయి 2లో..



## నేడు మొంథా నష్టాల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో మొంథా తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం ఈనెల 10వ తేదీన జిల్లాలో పర్యటించనుందని జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.ఈనెల10వ తేదీ మధ్యాహ్నం2.30ని.లకు గన్నవరం నుండిబయలుదేరి సాయంత్రం 4గంటలకు ఏలూరు జిల్లా ఉంగుటూరు చేరుకుంటారన్నారు .ఉంగుటూరులో తుఫాన్ నష్టాలు,అనంతరం జిల్లా యంత్రాంగం చేపట్టిన పునరుద్ధరణ పనులపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను

- తరువాయి 2లో..

## ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు బదిలీ

# సమస్యకు పరిష్కారం

- పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో హర్షం
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్అండ్ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది.ఎంపీ పుట్టామహేష్‌కుమార్ కృషి ఫలితంగా పునరావాస కాలనీలకు మారిన కుటుంబాలకు కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు అందించారు. పోలవరం,చింతలపూడి నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో తమకు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు అవి బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు.ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డుల

- తరువాయి 2లో..

# దళితుల ఐక్యంగా ఉండాలి : దాసరి,పల్లి శ్రీను





**లింగపాలెంమేజర్ న్యూస్ :** మండలంలోని ధర్మాజీగూడెంలో ప్రసాద్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం దళితుల ఐక్యవేదిక కార్యక్రమం జరిగింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా దళితులు పాల్గొన్నారు. మండల యస్సి సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసు బాబు అధ్యక్ష్యతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యస్సి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ గత 2014-2019 ప్రభుత్వంలో మన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిన్న తరహా నుంచి పెద్ద తరహా మొత్తంలో రుణాలు అందేవని కానీ గత ప్రభుత్వంలో జగన్మోసపు రెడ్డి ఉచిత పథకాల నేపథ్యంలో ఆ నిధులన్నీ నిర్వీర్యం చేశారని అన్నారు. ఎంఎస్ఎంఇ రుణాలు కూడా దళితులకు అందకుండా చేసిన ఘనత జగన్ మోసపు రెడ్డి దేనిని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర డైరెక్టర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను మాట్లాడుతూ దళితులందరూ ఏకం కావాలని కూటమి ప్రభుత్వం మన అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు, మహిళా అధ్యక్షురాలు కొత్తూరి నాగమణి, ఎంపీటీసీ సభ్యులు ఉప్పె శోభ రాజ్యం,తొమ్మాండ్రు మధు (మల్లయ్య) జిహెచ్ డైరెక్టర్ కొండ్రు దేవా,ఎఎంసి డైరెక్టర్ డోలా విజయ్,మాముదూరి మహంకాళి, బిజెపి శ్రీకాకొల్లు వెంకట నాగేశ్వరావు,పొదిల శౌరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు బదిలీ సమస్యకు పరిష్కారం

మొదటిపేజి తరువాయి

విషయంలోగానీ, పరిహారం విషయంలోగానీ, పునరావాస సౌకర్యాల విషయంలో గానీ,తమ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, తమకు న్యాయం చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఈ సందర్భంగా నిర్వాసిత కాలనీల్లో ఉంటున్న కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకోసం సొంత ఊళ్ళు వదిలి, కొత్తగా నిర్మించిన కాలనీలకు వచ్చిన తాము,ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కొత్త చిరునామాకు మారకపోవడంతో పనులు చేసుకోలేక, ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో ఇప్పుడు కొత్త జాబ్ కార్డులు వచ్చాయని, ఎంపీ మేలు మర్చిపోలేమని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు.

# వైఎంహెచ్‌ఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ఏలూరు, మేజర్‌న్యూస్:** హిందూ యువజన సంఘం (వై.యం.హెచ్.ఏ.) ఏలూరు ఆధ్వర్యంలో విజయ హాస్పటల్స్ రితేష్ హార్ట్ కేర్ ఏలూరు వారి సహకారంతో ఆదివారం ఉదయం ఏలూరు, వై.యం.హెచ్.ఏ. హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం (గుండె,నేత్ర, జనరల్ వైద్య విభాగాలు) జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని 150 మందికి పైగా నగర వాసులు సద్వినియోగపరుచుకున్నారు. ముందుగా ఉచిత వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రకాశంతో ఘనంగా ప్రారంభించారు.ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డా.పి.రితేష్ ఎండి (జనరల్ మెడిసిన్) (కార్డియాలజి) నేత్రుత్వంలో గుండె పరీక్షలు ఈసీజీ, 2డి ఎకో)బీనేత్ర వైద్య నిపుణురాలు డా. జి.తేజస్వి (ఆప్తల్మాలజి) ఆధ్వర్యంలో కంటి పరీక్షలుబీ ఫిజీషియన్ డా. యం.రాంబాబు జనరల్ పరీక్షలు నిర్వహించారు. వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కె వి సత్యనారాయణ, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు యిరదల ముద్దు కృష్ణ తదితరులు నిర్వహించారు. అనంతరం వైద్య బృందాన్ని నిర్వాహకులు శాలువా మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమాలను కార్యనిర్వావాహక కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వరరావు (ఎల్వీఆర్) అధ్యంతం పర్యవేక్షించారు. మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా కోటేశ్వరరావు,సహాయ కార్యదర్శి సిహెచ్ సాయి తేజ, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్,సహాయ కార్యదర్శి బొప్పన వెంకటరాజు,సభ్యులు కానాల మురళీకృష్ణ,పెదపాటి రామకృష్ణ ఎం సూర్యనారాయణ యాదవ్,కే హేమంత్ కుమార్,దువ్వి హేమ సుందర్,గండికోట రాజేష్,గుత్తా కౌసలేంద్రరావు,గుత్తా ప్రమీల దేవి, రితేష్ హాస్పిటల్ మేనేజర్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్ళ పంపిణీ





**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నందు కృత్రిమ కాళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి శేషు కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 316 జిల్లా గవర్నర్ ఎన్వీలు ఎస్ ఎస్ పాపారావు నాయుడు ఉప గవర్నర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు గత నెలలో కృత్రిమ కాళ్ల స్క్రీనింగ్ పోగ్రాం జరిగింది. ఈ 62 మంది వివిధ ప్రాంతాల నుండి రావడం జరిగింది.వీరందరికి హేలాపురి లయన్స్ క్లబ్ సహకారంతో ఈ కృత్రిమ కాళ్ళ ను పంపిణీ చేశారు.దీనికి ఆర్థికంగా సహకరించిన విజయ లక్ష్మీకి జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడమంటే సంతృప్తి ఇస్తుందని, జంగారెడ్డి గూడెం క్లబ్ వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. క్లబ్ వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌సిఆర్ఆర్ రత్నకుమారి,జడ్పీ కన్నం హనుమంతరావు,క్లబ్ సభ్యులు అల్లూరి సురేష్,మద్దిపాటి నాగేశ్వరరావు, పంతగాని వెంకన్న,కొండపల్లి పండు,కాకర్ల వీరభద్ర రావు, బొల్లిన రామకోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అంటేనే టిడిపి

మొదటిపేజి తరువాయి

సంస్థల రిజర్వేషన్‌ను 24 శాతం తగ్గించిన బీసీ ద్రోహి జగన్ అని పేర్కొన్నారు.జగన్ రిజర్వేషన్ తగ్గించడంతో 16 వేల పోస్టులు స్థానిక సంస్థలలో బీసీలు నష్టపోయారన్నారు.నాడు వైసిపి పాలనలో బీసీలను అడుగడుగునా దగా మోసం చేసిన జగన్ కు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గౌడశెట్టిబలిజ కళ్యాణ మండప కమిటీ నాయకులు మేకా కోటేశ్వరరావు, పీతాని వెంకట్, పెచ్చెట్టి బాబు, అప్పారి ఉమామహేశ్వరరావు,అంగర చిన్న, బొక్క గంగాధర్ రావు, ఏఎంసి చైర్మన్ కోడి విజయ భాస్కర్,మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు ,గండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఏడుకొండలు, కుక్కలసత్యనారాయణ, గోపాలకృష్ణ, గుబ్బల ఏడుకొండలు, రాచమల్ల మీరయ్య, కౌరు సందీప్ కుమార్, కేతరాజు, నున్న బోయిన సత్యనారాయణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమ గోదావరి జిల్లా దాతృత్వానికి మారుపేరు

మొదటిపేజి తరువాయి

విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సహకారంతో దివ్యాంగులకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ సతీమణి ఆరిమిల్లి కృష్ణతులసి మాట్లాడుతూ దివ్యాంగులఆత్మీయ సమ్మేళనం పేరుతో ఏర్పాటు చేసిన సంకల్పం-2025 కార్యక్రమం ద్వారాఎంతోఅద్భుతమైన అనుభూతిని పొందగలి గానని చెప్పారు. తణుకు ప్రాంతంలో దాతృత్వం కలిగినదాతలు ఉన్నారంటే గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అన్నారు.కృత్రిమ అవయవాలు అందజేయడంతోపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ న్యూజిలాండ్ నుంచి దివ్యాంగులకు తన వీడియో సందేశాన్ని పంపారు.అనంతరం సుమారు 100 మందికి కృత్రిమ అవయవాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృత శిశువుకు అంత్యక్రియలు చేసిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్

మొదటిపేజి తరువాయి

చాటుకున్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో గుర్తు తెలియని మృత దేహాలకు అంత్యక్రియలు చేసే అవకాశం తనకు లభించడం ఎంతో గొప్పగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని శ్రీనివాస్ తెలియజేశారు.

## హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు మృతి

మొదటిపేజి తరువాయి

ఇరగవరం మండలం రాపాకకు చెందిన గెడ్డం సందీప్ (20),పేకేరు గ్రామానికి చెందిన కె.సింహాద్రి అప్పన్న (50) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.అప్పన్నకు ఇద్దరు సంతానం కాగా సందీప్‌కి వివాహం కాలేదు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.వివరించారు.

## నేడు మోంథా నష్టాల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన

మొదటిపేజి తరువాయి

పరిశీలిస్తారని,అనంతరం ఉంగుటూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి మోంథా తుఫాన్ నష్టాలను అధికారులతో కలిసి పరిశీలిస్తారన్నారు.అనంతరం సాయంత్రం 4.30ని.లకు తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలియజేసారు.కేంద్ర పరిశీలన బృందంలో కేంద్ర వ్యవసాయ శాఖ, రైతుసంక్షేమశాఖ డైరెక్టర్ డా.కె.పొనుసామి, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాత్రి,కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనాలు సభ్యులుగా ఉన్నారు.

# ప్రతి పౌరుడికి న్యాయం అందాలన్నదే లక్ష్యం






– ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం

**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ఆదివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవా సాధికారిక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ మూర్తులు, న్యాయ వాదులు,పోలీసు ఉన్నత అధికారులు హాజరయ్యారు.ముఖ్య అతిథులు జిల్లా సెవెంత్ అడిషనల్ జడ్జి వై.శ్రీనివాసరావు,అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ పి.ఎస్.వి.బి. కృష్ణ తేజ, డి.ఎల్.ఎస్.ఎ. సెక్రటరీ, సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్, న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు కోనేరు సీతారామ్,జీ.పీ., ఏలూరు జిల్లా బి.జె.రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ,అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు జాతీయ న్యాయ సేవా దినోత్సవం ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ కీలక సందేశాన్ని ఇచ్చారు. సమాన న్యాయం భారత రాజ్యాంగంలోని 39 ఏ అధికరణం దేశంలోని ప్రతి పౌరుడికి న్యాయం అందుబాటులో ఉండాలని,ఆర్థిక లేదా ఇతర బలహీనతల కారణంగా ఎవరికీ న్యాయం అందకుండా పోకూడదని నిర్దేశిస్తుందన్నారు.ఈ లక్ష్యాన్ని సాధించడానికి 1995లో న్యాయ సేవల అధికరణ చట్టం అమలులోకి వచ్చిందని.ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన జాతీయ న్యాయ సేవా దినోత్సవంగా జరుపు కుంటున్నారని తెలిపారు. పేదలు,బలహీన వర్గాలు,మహిళలు, పిల్లలు, అణగారిన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం, అవగాహన కల్పించడం అని అన్నారు.ఎటువంటి ఆర్థిక స్థోమత లేని వ్యక్తికి కూడా న్యాయ సేవలు అందించడానికి న్యాయ సేవా సాధికారిక సంస్థలు సిద్ధంగా ఉన్నాయనే భరోసాను ప్రజలకు ఇవ్వడం పోలీసుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏలూరు న్యాయవాదులు,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ప్రజలు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసులకు తీరని అన్యాయం

– ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** జీవో నెంబర్ 3 రద్దుతో ఆదివాసులకు తీరని అన్యాయం జరిగిందని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు అన్నారు.మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి,పోలవరం మండల శాఖలు సంయుక్తంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రద్దు చేయడం వలన ఆదివాసులకు తీరని అన్యాయం జరిగిందని, జీవో నెంబర్ 3స్థానంలో ప్రత్యామ్నాయంగా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయడానికి ఏటి ఏ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర కోశాధికారి వంజం ధర్మరాజు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు మాట్లాడుతూ సుప్రీం కోర్టులో జీవో నెంబర్ 3 పై ఉభయ తెలుగు రాష్ట్రాలలో రివ్యూ పిటిషన్ వేసిన ఏకైక ఉపాధ్యాయ సంఘం ఏ టి ఏ మాత్రమే అని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు సోదెం రాజు మాట్లాడుతూ 2010 కి ముందు నియామకాలు పొందిన ఉపాధ్యాయులు అభద్రతా భావంతో ఉన్నారని,వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలనిఅయన కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్,బుట్టాయిగూడెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెల్లం వెంకటేశ్వర రావు, పూసం రమేష్, జీలుగుమిల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పైదా సురేష్, తెల్లం వెంకటేశ్వరరావు, పోలవరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కాకం రాజశేఖర్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బయో రీసెర్చ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బయో రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు. జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం గ్రామంలో ఈ సెంటర్‌లో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన కషాయాలు, విత్తనాలు, జీవామృతం ఇతర సహజ ఉత్పత్తులు రైతులకు సులభంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు తక్కువ వ్యయంతో నాణ్యత కలిగిన ఉత్పత్తులు అందించే మార్గమని,కూటమి ప్రభుత్వం రైతుల సాధికారతకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఇలాంటి కేంద్రాలు రైతు భరోసా పర్యావరణ రక్షణకు తోడ్పడతాయి అని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన పైదా కాంతమ్మ దశదిన కర్మ కావడంతో వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె చిత్రపటానికి పూలు వేసే నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైదా ముత్యాలమ్మ, జడ్పీటీసీ మల్లం వసంతరావు, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, టీడీపి సీనియర్ నాయకులు సోయం శేఖర్, తమ్మిన సాంబ,ఎంటిఎల్ మినీ మాధుర్య, బి. నాగేశ్వరరావు,యూనిట్ ఐసిఆర్పీలు దుర్గమ్మ, ప్రకాష్, నాగేంద్ర కుమార్, సుదర్శన్ మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ టీచర్స్ ఆవిర్భావ దినోత్సవం



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని వేలేరుపాడు యూపీయస్ పాఠశాలలో ఆదివారం ఆదివాసీ టీచర్స్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం రమేష్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలకు మాత్రమే ఉద్యోగ నియామక చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు రద్దు చేసిన జీఓ నెంబర్ 3 ను పునరుద్ద రించాలని,ఉపాధ్యాయ ఉద్యోగాలు ఏజెన్సీకి దూరం చేయడం తగదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కారం దారయ్య,దేవరాజు,సుందర్,వీరబాబు, నాగేశ్వరరావు, రాధ,సీత,ప్రమీల,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెనుగొండలో ఘనంగా 49వ శివ ఏకాహం



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం పెనుగొండ లోని శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి (సుబ్బారాయుడు గుడి )దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 10 వ తేదీ కార్తీక సోమవారం ఉదయం నుండి 11వ తేదీ మంగళవారం ఉదయం వరకు 24 గంటల శివ ఏకాహ మహోత్సవం జరుగుతుందని నిర్వాహక కమిటీ ప్రతినిధులు తమ్మా శంకరం, వనపల్లి వీరాంజనేయులు, ప్రముఖ కవి, రచయిత యన్.కే నాగేశ్వరరావు ఇక్కడ తెలిపారు. 1975లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కరోనా సమయంలో మినహా గడచిన 49 సంవత్సరాలనుండి వైభవంగా జరుగుతుందని వారు అన్నారు.ఈ 24 గంటల భక్తి గీత సహిత భజన కార్యక్రమంలో పెనుగొండతో పాటు శిరగారపల్లి, భీమవరం, ఓగిడి, దేవ, పెదపల్లి, ఐనపర్రు, పాలమూరు, వెంకట్రామ పురం తదితర ప్రాంతాలనుండి భక్త సమాజాల నుండి వచ్చే భజన పరులు గీతాలు ఆలపిస్తారని వారు అన్నారు.1975లో ప్రముఖ భక్తి గీతాల కవి భక్తకవి యదుశ్రీ నమ్మి గోపాల కృష్ణ ప్రారంభించిన ఈ కార్యక్రమం వచ్చే సంవత్సరం స్వర్ణ ఉత్సవాలు భారీగా జరుగుతాయని వారు వెల్లడించారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా మద్దు మోహన్



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** వ్యాపారాల అభివృద్ధికి కృషి చేస్తా అని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కొయ్యలగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మద్దు మోహన్ పేర్కొన్నారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఉన్న మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఆదివారం చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులు సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మద్దు మోహన్ మాట్లాడుతూ కొయ్యలగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంఘంలో ఉన్న ప్రతి ఒక్క వ్యాపారి అభివృద్ధికి వారి యొక్క వ్యాపారాల ఎదుగుదలకు కృషి చేస్తా అని అన్నారు. అందరూ ఐకమత్యంగా ఉండి తమ సహాయ సహకారాలు తనకు అంద చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శిగా గొలిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా కర్పూరపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.అనంతరం కార్తీక వన సమారాధనకు విచ్చేసిన వ్యాపారులకు వారి కుటుంబాల వారు వివిధ రకాల ఆటల పాటలతో ఆనంద ఉత్సాహంలో కొనసాగారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు,గంగాధర్ రావు,కొల్లూరి సత్తిబాబు,చిరావూరి సాయి, బొమ్మ దుర్గబాబు,కంభం పాటి సాయి కృష్ణ, వివిధ పార్టీల నాయకులు,వ్యాపార వర్తక సంఘం వారు పాల్గొన్నారు.

# మరుగున పడిన త్రేతాయుగం చరిత్ర.. వాలీసుగ్రీవ కొండ





**- వాలీ, సుగ్రీవ యుద్ధం జరిగినట్టు ఆనవాళ్లు ..?**
**- వేళ యేళ్ల చరిత్ర ఉన్నా అభివృద్ధి లేదు**
**- గుప్త నిధుల పేరుతో తవ్వకాలు... ధ్వంసం**

**కామవరపుకోట :** మండల కేంద్రమైన కామవరపుకోటకు కూతవేటు దూరంలో ఉంది పాతూరు. ఈ గ్రామ శివారున వాలీ సుగ్రీవుల గట్టకు త్రేతాయుగం నాటి చరిత్ర ఉందన్న నానుడి ఉంది. కొన్ని వందల సంవత్సరాల నుంచి గట్టుపై తారాదేవి ఆలయంతో పాటు ఏకశిలపై గరుత్మంతుడు, వాలీ,సుగ్రీవ, ద్వారపాలకుల విగ్రహాలు ఉన్నాయి.

**-వాలీ,సుగ్రీవ యుద్ధం జరిగిందా-** పురాణాలు.. ఈ ప్రాంత పూర్వీకులు చెప్పిన దాని ప్రకారం కొన్ని వందల ఏళ్ల నుంచి ఒక కథ ప్రచారంలో ఉంది. తారాదేవి కోసం ఇక్కడే వాలీసుగ్రీవులు యుద్ధం చేసుకున్నారని చెపుతారు. 8అడుగులఎత్తు. 3అడుగులుమందంతోఈవిగ్రహాలు ఉంటాయి.

**-తారాదేవి-**కొండపైన తారాదేవి లక్ష్మీదేవి అవతారంలో మనకు దర్శనమిస్తారు. కింద వాలీసుగ్రీవ విగ్రహాల నేపథ్యంలో తారాదేవి అని చెప్పినా... చేతిలో కమలం పువ్వుతో ఉండడంతో లక్ష్మీదేవిగాను కొందరు అభివర్ణిస్తున్నారు. ఆమె సుగ్రీవుని భార్యగా రామాయణంలో మనకు తెలుసు. తార ఆలయం వెనక వైపు రాములవారి పాదాలు ఉన్నాయి. తార గుడిని ఆనుకుని కొండపైన ఒకే రాతిమీద చెక్కబడిన 7 అడుగుల గరుత్మంతుడు విగ్రహం ఉంది.

**- నాగద్వారం -**తారాదేవి, చీకటి గది మధ్యలో నాగద్వారం ఉంది. కొన్ని సంవత్సరాల వరకు ఈ నాగద్వారం వద్దకు ఓ నాగజాతి పాము వచ్చి భక్తులు పోసిన పాలు స్వీకరించి వెళుతూ ఉండేది.

**-చీకటి గది పాలీ భాష-** చీకటి గదిలోపల ద్వారపాలకు విగ్రహాలు కాపలాగా ఉంటాయి.గదిలో ఓ శాసనం పాలీ భాషలో ఉంది. చాలామంది చరిత్ర కారులు ఈ భాషపై పలు రకాల పరిశోధనల తర్వాత దీనిని పాలీభాషగా గుర్తించారు. ఈ శాసనం ఎవరు వేశారు ? ఇందులో ఏం ఉంది ? అన్నది ఎవ్వరికి అంతు పట్టడం లేదు.

**-ఎలా చేరుకోవాలి -**ఈ చారిత్రాత్మక ప్రదేశానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం ద్వారా మాత్రమే వీలుంది. ఏలూరు నుంచి 39 - జంగారెడ్డిగూడెం నుంచి 22 - ద్వారకాతిరుమల నుంచి 13 కిలోమీటర్లు ఉంటుంది.

**-తిరునాళ్లు,ఆచారాలు -** ప్రతి యేటా కార్తీకమాసంలో మంగళవారం తిరునాళ్లు నిర్వహించేవారు. రెండు దశాబ్దాల తర్వాత గత మూడేళ్ల నుంచి వాలీసుగ్రీవ అన్నదానకమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పిల్లలు పుట్టని మహిళలు గరుత్మంతుడి ముందు ఇరవైఏళ్ల క్రితం పానాచారాలు చేసేవారు. అలా చేస్తే తమకు పిల్లలు పుడతారన్న నమ్మకం వారిలో ఉండేది.

**- గుప్త నిధుల పేరుతో ధ్వంసం -** పరిరక్షణ అవసరం -దశాబ్దం క్రితం ఇక్కడ గుప్త నిధులు ఉన్నాయని కొందరు ఆగంతకులు రాత్రివేళల్లో వాలీసుగ్రీవుల విగ్రహాల కింద, కొండపై చతురస్త్రాకారంలో ఉన్న గురుజును పూర్తిగా తవ్వేశారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు స్పందించి పర్యాటకంగా వాలీసుగ్రీవ కొండను అభివృద్ధి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# దేవాంగ సంక్షేమ సంఘం వన సమారాధన



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 12వ వార్డులోని సాయిబాబా గుడి వెనుక శ్రీ చౌడేశ్వరి దేవి దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వన సమారాధన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, టిడిపి పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా, భక్తి భావనలను పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. దేవాంగ సంఘం నిర్వహించిన ఈ వన సమారాధన కార్యక్రమం సామాజిక ఐక్యతకు దారితీసే విధంగా ఉందని అభినందించారు.

# శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి సేవలు అభినందనీయం

**- ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు,**
**శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు**

**భీమడోలు,మేజర్న్యూస్ :** గుండుగొలను కేంద్రంగా పనిచేస్తున్న శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవాసమితి స్థానికంగా గల దివ్యాంగులకు దాతల సహకారంతో అందజేస్తున్న సేవలు అభినందనీయమని, ఇతరులకు ఆదర్శప్రాయం అని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సేవా సమితి ద్వారా ప్రతి నెల 60 మంది దివ్యాంగులకు సన్న బియ్యం, నిత్యావసరాలు, పండ్లు, దుస్తులు అందజేస్తున్నారు.ఇదేక్రమంలో కార్పొరేట్ వైద్యశాలల సహకారంతో వైద్య సేవలను సైతం అందజేస్తున్నారు. ప్రతి నెల నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం సేవా సమితి ద్వారా సహకారం పొందుతున్న దివ్యాంగులతో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులతో పాటు ఆప్కాబ్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ నెలలో దివ్యాంగులకు అందజేసే బియ్యం నిత్యావసరాలు, ఇతరాలకు దాతగా ఆప్కాబ్ చైర్మన్ వ్యవహరించారు. ప్రముఖుల భాగస్వామ్యంతో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక వన సమారాధన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి



సేవా సమితి నిర్వహణ కోసం రూ. 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్య అతిథులచే నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ చైర్ పర్సన్ శ్రీ బత్తిన కొండబాబు,అధ్యక్షులు మాజీ అధ్యక్షులు బంటు విజయకుమార్, ప్రముఖులు దాట్ల సీతారామరాజు, కరణం పెద్దిరాజు, దూసనపూడి పుల్లయ్య నాయుడు,పట్నాల వెంకటేష్ బాబు పాల్గొన్నారు.

## జలజల జలపారే నీరు - కలుషితంగా మారింది చూడు

**- పైపులైను పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు**
**- పట్టించుకోని సిబ్బంది**



**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్:** పైపులైను పగిలి జలజల జల నీరు పారుతున్న పట్టించుకోకపోవడంతో త్రాగునీరు వృధాగా పోతుంది. ప్రస్తుతం మొంథా తుఫాను పలకరింపుతో నీరు కలుషితంగా మారి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈ మంచినీటిని చిన్న చిన్న గ్రామాల ప్రజలు నిత్యం తాగుతుంటారు. నీరు తాగడం వల్ల రానున్న రోజుల్లో అనారోగ్యానికి గురి కావలసి వస్తుందని చెప్తున్నారు. మండలంలోని కంసాలి కుంట గ్రామ సమీపంలో పైపులైను పగిలి ప్రతిరోజు ఉదయం సాయంత్రం త్రాగునీరు వృధాగా పోతుందని స్థానిక ప్రజలు తెలియజేశారు.ప్రతిరోజు నీరు వృధాగా పోతుందని సంబంధిత సిబ్బంది పట్టించు కోవడంలేదని తెలియజేశారు. బుట్టాయిగూడెం నుండి కన్నాపురం వెళ్లే రోడ్డులో నీరు వృధాగా పోతుండడంతో రోడ్డు బురద అవుతుందని చెబుతున్నారు.గత ఐదు నెలల నుండి నీరు వృధాగా పోతున్నపట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు వాపోతు న్నారు.ఇప్పటికైనా అధికార సిబ్బంది స్పందించి త్రాగునీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యం



**నరసాపురం, మేజర్ న్యూస్:** కొవ్వలి రామ్మోహన్నాయుడు అందిస్తున్న ఉచిత ఆక్యుపంచర్ వైద్య సేవలు పేదలకు వరంగా నిలుస్తాయని కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి, ఆక్యుపంక్చర్ వైద్య నిపుణుడు కొండా శ్రీధర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 1వ వార్డు శ్రీహరిపేట లో కుళాయి చెరువు వద్ద కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరంలో రోగులకు శ్రీధర్ వైద్య సేవలు అందించి మాట్లాడారు. సర్వ రోగ నివారిణి ఆక్యుపంక్చర్ వైద్యమన్నారు.ఎలాంటి మందులు, ఇంజెక్షన్లు, శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా అన్ని రకాల వ్యాధులను ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా నివారించ వచ్చునని అన్నారు. పేదలకు, అనాథలకు, ఆపదలో ఉన్న వారికి కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తమ కుటుంబ సభ్యుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ న్నాయుడు సేవలను అందిస్తున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తాము కూడా తనవంతు సేవలు అందిస్తున్నామని శ్రీధర్ తెలిపారు.సుమారు100 మంది రోగులకు వైద్య సేవలను అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ కొవ్వలి జయలక్ష్మి,సంకు భాస్కర నాయుడు, చిన్నాయమ్మ, సందక సురేష్, జి.రేఖ, బోగి రెడ్డి ముత్యం, అంద్రాజు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## విస్తృతంగా మాలల ఆత్మీయ సమ్మేళన ప్రచారం



**నరసాపురం,మేజర్ న్యూస్:** ఈనెల 29న మండలంలోని సీతారాంపురం జేబీరా విద్యా సంస్థల కాంపౌండ్ లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ మాలలను ఆహ్వానిస్తున్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, న్యాయవాది సోడదాసి శ్రీధర్, ఇంజేటి జాన్ కెనడి, కాకిలేటి ఆనంద్ కుమార్లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజా ప్రతినిధులు, ముఖ్యులతోపాటు మాల సంఘీయులందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని, ఈ ఏడాది కూడా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక ప్రతి నిధులు పాల్గొంటున్నారు.

# గౌడ సంఘీయులంతా ఐకమత్యంగా ఉండాలి





**– వడాలిలో వైభవంగా గౌడ సంఘ కార్తిక వనసమారాధన**

**– రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ**

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** గౌడ సంఘీయులంతా ఐకమత్యంగా ఉండాలని, సంఘం సంఘటితంగా వుంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటే ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతామని రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తెలిపారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో కొలువైయున్న శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘ 21వ కార్తీక వనసమారాధన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ స్కూల్ అధినేత,గౌడ సంఘ నాయకులు బొర్రా చలమయ్య సభాధ్యక్షత వహించగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, తెలంగాణ ఐజీ వెలివెల సత్యనారాయణ,రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి,రాష్ట్ర గౌడసంఘ నాయకులు కొనకళ్ళ జగన్నాదరావు (బుల్లయ్య), కైకలూరు నియోజకవర్గ టిడిపికన్వీనర్ వీరమల్లు నరసింహారావు, పోసిన చెంచురామరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత ఉసిరి చెట్టుకి, శివలింగానికి ప్రత్యేక పూజలు చేసారు. యువత బైక్ ర్యాలీతో డిజె స్టెప్పులతో ఊరేగింపుగా జై జై గౌడ అంటూ నినాదాలు చేశారు. అనంతరం 10 వేల మందికి పైగా పర్యావరణ రహితంగా అరటిఆకులో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘీయులు విద్య, ఆర్థిక,రాజకీయ,అన్ని రంగాలలో రాణించాలని,తల్లితండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఇతర కులాలను కలుపుకొని సమాజంలో ముందుకు సాగాలన్నారు.కైకలూరు నియోజకవర్గంలో 30 వేల ఓట్ల కలిగి ఉన్న గౌడలు ఎమ్మెల్యే అవ్వడం లేదన్నారు. పెడన లాంటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆనంతరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు దాత మోదుగుమూడి మదన్ మోహన్ కుమార్తె శ్రీమణికంఠ పేరు మీద 5 వేలు చొప్పున 5గురు విద్యార్థులకు రూ. 25వేలు నగదు బహుమతి అందజేసి సత్కరించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చి వన సమారాధనలో పాల్గొని జయప్రదం చేసిన గౌడ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు చలపాటి వెంకటేశ్వర రావు,తాతా కృష్ణారావు ,పరసా వీర్రాజు,కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు,జోగి సురేష్,శొంఠి నాగరాజు,ఈడే సుధాకర్ ,దాసరి శ్రీనివాస్ ,కైకలూరు,కలిదిండి,మండవల్లి ,ముదినేపల్లి మండలాల అధ్యక్షులు ,కార్యదర్శులు ,గౌడ సంఘీయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు సిఆర్ఆర్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో వందేమాతర గీతం పై ర్యాలీ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సర్ సి.ఆర్.రెడ్డీ పి.జి. కళాశాల ఆద్వర్యంలో సోమవారం 10వ తేదిన ఉదయం 10:30 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ స్వరపరచిన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిగీతం, ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం అయిన వందేమాతరానికి 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా 10వ ఉదయం గం. 10.30ని. నుండి మధ్యాహ్నం గం12.ని.ల వరకు సుమారు 200 మంది విద్యార్థులతో సర్ సి.ఆర్.రెడ్డీ పి.జి. కళాశాల నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించు చున్నట్టు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. డి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథితిగా పాల్గొని ఈ ర్యాలీని ప్రారంభిస్తారని సర్ సి అర్ రెడ్డీ పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారని వివరించారు.

# పూర్వీకుల ఆచారాన్ని నేటికీ కొనసాగించడం ఎంతోగొప్ప విషయం





**– వైభవంగా అమ్మవార్ల జాతర కార్యక్రమం**

**ఏలూరు,మేజర్ న్యూస్:** అందరి శుభాన్ని కాంక్షిస్తూ అమ్మవార్ల జాతర రూపంలో పూర్వీకులు ఆరంభించిన ఆచారాన్ని నేటికీ కొనసాగించడం ఎంతోగొప్ప విషయమని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తోన్న జాతర్లలో తాను ఎమ్మెల్యే హోదాలో పాల్గొనం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ఏలూరు నియోజకవర్గం అభివృద్ధిపథంలో పయనించాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్థిల్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. నగరంలో ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో జాతర కోలాహలం ప్రారంభమవ్వగా ఆదివారం ఉదయం స్థానిక పవర్‌పేటలో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ,శ్రీ ఆది మహాలక్ష్మమ్మ,శ్రీ వినుకొండ అంకమ్మ,శ్రీ పోతురాజుబాబుల జాతర మహోత్సవానికి అంకురార్పణ జరిగింది. ఈ ముడుపు కట్టేకార్యక్రమంలో ఎమ్మెల్యే,జాతర కొలుపుల కమిటీ గౌరవాధ్యక్షులు బడేటి చంటి,మీనా దంపతులు, నగర మేయర్ నూర్జహాన్, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు, ఆర్టీసి విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఎఎంసి చైర్మన్, జాతర కొలుపుల కమిటి ఛైర్మన్ మామిళ్ళపల్లిపార్థసారధి,జ్యోతిదంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తొలుత స్థానిక పవర్‌పేటలోని శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మమేకమైన ఎమ్మెల్యే బడేటి చంటి అనంతరం అక్కడ నుండి ముడుపును స్వయంగా శిరస్సుపై ధరించి స్థానిక గానుగల పేట గంగానమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. చిత్రవిచిత్ర వేషధారణలు,డప్పువాయిద్యాల నడుమ ఈకార్యక్రమంఆధ్యంతం భక్తితన్మయత్వానికి గురిచేసింది. అనంతరంఅక్కడ ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లకు పవిత్ర స్నానాచరణను గావించారు. ఈ క్రతువులో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొన్నారు. అనంతరం విజయ గణపతి ఆలయం వద్ద పందిరిరాట స్థాపనను నిర్వహించారు. నగర మేయర్ నూర్జహాన్,ఆర్టీసి జోన్ చైర్మన్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడంఅదృష్టంగాభావిస్తున్నట్లుచెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి రేణుక,ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకట రామయ్య,మోటేపల్లి చంద్రశేఖర్ కోటేశ్వరమ్మ దంపతులు,జనసేన నాయకులు నారా శేషు,ఘంటసాల వెంకటలక్ష్మి, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తపనా చౌదరి, ఆర్ఆర్ పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి,పవర్ పేట శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గంటా బాబ్జీ,పడమర వీధి జాతర కమిటి గౌరవాధ్యక్షులు చోడే వెంకటరత్నం,అధ్యక్షులు చోడే బాలు, పవర్ పేట జాతర కొలుపుల కమిటి కార్యదర్శి కేశవరావు, వీరాస్వామి, కోశాధికారి జవ్వాజి మోహన్ విఠల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కందుకూరి రవికుమార్, నౌడూరి వాసు, దొంతంశెట్టి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అగ్నికుల క్షత్రియుల అభివృద్ధి సాధ్యం

**– మాజీ మంత్రి మోపిదేవి,విప్ నాయకర్**





**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** అందరూ ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ లు అన్నారు. ఆదివారంమండలంలోని ముత్యాలపల్లిలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అగ్నికుల క్షత్రియ కుటుంబ సమేతంగా కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మోపిదేవి, నాయకర్ లు మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియులు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, ఎక్కువమంది వేట పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా ఈ వర్గాలకు చెందవలసిన రాయితీలు, అవసరాలను సాధించేందుకు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేటవృత్తి కొనసాగిస్తున్న ఎంతో మంది మత్స్యకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరిని అభివృద్ధి చేసేందుకు సంఘంలో ఉన్న విద్యా వేత్తలు కృషి చేయాలన్నారు. నెల్లూరు నుండి నరసాపురం వరకు ఉన్న తీరప్రాంత గ్రామాల్లో నివసిస్తున్న అగ్నికుల క్షత్రియులు ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉన్నాయని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా, సమాజంలో ఐక్యత, ఆచార సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడే పవిత్ర కాలమని పేర్కొన్నారు. అగ్నికుల క్షత్రియ సంఘం ఈ విధంగా సమూహంగా వన సమారాధన చేయడం ఎంతో శుభకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, మత్స్య సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మైల వసంతరావు, వాతాడి ఉమామహేశ్వరరావు, చిలకలపూడిపాపారావు, వైదాని నాగేశ్వరరావు, గాడి నెహ్రూ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురుని సత్కరించారు.

# బ్రాహ్మణుల ఐక్యతకు పాటుపడాలి



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** బ్రాహ్మణుల ఐక్యతకు బ్రాహ్మణులందరూ కృషిచేయాలని జంగారెడ్డి గూడెం ప్రాంతీయ బ్రాహ్మణపరిషత్ మాజీ అధ్యక్షులు సాయి అన్నారు. ఆదివారం రామన్నపాలెంలో జరిగిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూబీ కుటుంబం కంటే కులం అభ్యున్నతికోసంప్రతిఒక్కరూ కృషిచెయ్యాలన్నారు. బ్రాహ్మణులలో అవివాహితులకు వివాహాలు పెద్దసమస్యగా మారాయని..శాఖ పట్టింపులేకుండా సంబంధాలు కుదుర్చుకోవాల న్నారు. జంగారెడ్డిగూడెం సంఘం ఆధ్వర్యంలో అవివాహితుల వివరాలతో కూడిన గ్రూపును ఏర్పాటు చేశామని అది మంచి ఫలితాలు ఇస్తోందని సాయి పేర్కొన్నారు. ఆఆవివరాలను కామవరపుకోట సంఘానికి కూడా అందజేస్తామన్నారు. వన భోజనాల సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు సాయిని సత్కరించారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి








**– మొంథా తుఫాను నష్టపరిహారాలు చెల్లించాలి**
**– నావీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూ సేకరణ ఆపాలి**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని,మొంథా తుఫాను నష్ట పరిహారాలు చెల్లించాలని, నేవీ ఆయుధ డిపో పేరుతో జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెంలో బలవంతపు సేకరణ ఆపాలని,పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభ డిమాండ్ చేసింది.ఆదివారంజంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావుఅధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో ఆమోదించిన 17 తీర్మానాలను, నూతన జిల్లా కమిటీ వివరాలను ప్రకటించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలన్నారు.పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర ప్రకటించాలని, రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న సీడ్ కంపెనీలు రైతులకు అగ్రిమెంట్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పత్తి కొనుగోలుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,క్వింటా పత్తికి రూ.10వేలు మద్దతుధర ప్రకటించాలన్నారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు, నష్టపరిహారాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

కొల్లేరును ఐదు నుండి మూడవ కాంటూరుకు కుదించి కొల్లేరు రైతాంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ట్రంపు సుంకాల నుండి ఆక్వా రైతులను కాపాడాలన్నారు. రైతు సంఘం మహాసభలో చేసిన తీర్మానాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు చెప్పారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు మాట్లాడుతూ రైతు సంఘం జిల్లా మహాసభ ను విజయవంతం చేసిన రైతాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నూతన కమిటీ –** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభలో 24 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా నూతన అధ్యక్షులుగా కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శిగాకె.శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులుగా సిరిబత్తుల సీతారామయ్య, కోర్స జలపాలు, జిల్లా సహాయ కార్యదర్శులుగా బొడ్డు రాంబాబు, కోన శ్రీనివాసరావు మరో 18మందితో నూతనజిల్లా కమిటీ ఎన్నిక జరిగింది.

# గ్రంథాలయాన్ని అభివృద్ధికి కృషి

**– గ్రంథాలయం కమిటీ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు గ్రంథాలయ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక గ్రంథాలయం చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రంథాలయ అధికారి పి.దుర్గారావు ఆధ్వర్యంలో ఆదివారం వారోత్సవ సమీక్షా సమావేశం జరిగింది. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్,చెస్ నిర్వహించడానికి చర్చించుకుని గ్రంథాలయ ఉపయోగాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళటానికి డైరెక్టర్ల సమక్షంలో తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ఎన్.డీ.ఏ కూటమి నాయకుల సహకారంతో గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,ఎన్డీఏ ప్రభుత్వం పారదర్శకంగా నూతన వరవడిలో అన్ని శాఖలను కొత్తదనాన్ని చూపిస్తూ పని చేయటానికి సిద్ధంగా ఉందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రచార కరపత్రాన్ని త్వరలోనే తయారు చేసి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ను ముఖ్య అతిథిగా పిలిచి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక కూటమి నాయకుల సహకారంతో ఎమ్మెల్యే ద్వారా ప్రమాణ స్వీకారం కూడా త్వరలో జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్లు దోసూరి సుబ్బారావు,చింతల శ్రీను, గుళ్ళపూడి వెంకట కామరాజు, ఇనుముల వెంకట పాపారావు, ముత్యాల దుర్గా వెంకటలక్ష్మి గాయత్రి,లైబ్రేరియన్ సి.దుర్గారావు పాల్గొన్నారు.

# అమరావతికి పునరుజ్జీవం పోసిన చంద్రబాబు

**– అభివృద్ధి – సంక్షేమన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం**
**– న్యూజిలాండ్ టిడిపి ఎన్నారై సదస్సులో ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :** గత అయిదేళ్ల వైసిపి పరిపాలనలో అమరావతిని వైయస్ జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు.తిరిగి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు అమరావతికి పునరుజ్జీవం పోసారని చెప్పారు. న్యూజిలాండ్ ఎన్నారై టీడీపీ సమావేశంలో ఆదివారం ఎమ్మెల్యే రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారని చెప్పారు. అమరావతి నిర్మాణంలో పరిపాలన భవనాలు నిర్మిస్తున్నారని చెప్పారు. గతంలో 70 శాతం అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసిన చంద్రబాబు నాయుడు తదనంతర కాలంలో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కనీసం 6 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. మరోవైపు పోలవరం నిర్మాణాన్ని సైతం చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. రెండు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత 2029 నాటికి ఎన్నికలకు వెళతామని పేర్కొన్నారు. సిబిఎన్ అనే మూడు అక్షరాలు రాష్ట్రానికి, భవిష్యత్తు తరాలకు ఒక బ్రాండ్ అన్నారు.జగన్మోహన్ రెడ్డి శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంటానని భావించి రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ నిర్మించుకున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విశాఖపట్టణానికి పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది ముందుకు వస్తున్నారని చెప్పారు.

## నిర్మలా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఉచిత వైద్య శిబిరం



**కొయ్యలగూడెం ,మేజర్ న్యూస్ :** మండలంలో బయ్యనగూడెం గ్రామంలో ఆర్సీఎం చర్చ్ ఆవరణలో ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయ రావు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం నిర్మల హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ ,లాప్రో స్కోపీ సెంటర్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విచారణ గురువు రాజులపాటి రోసారియో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదవారికోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జనసేన పార్టీ నాయకులు మద్దతేజ విశ్వనాథ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలకు అంతుచిక్కనటువంటి వ్యాధులు సంక్రమిస్తునందున గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాల వద్దకు గ్రామీణ ప్రాంత ప్రజలు వచ్చి తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మల్లిపూడి శంకరం,మిరియాల అంబెడ్కర్, ఆరేటి ఏసు, డాక్టర్ బిందు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో టిడిపి గ్రామ కమిటీ సమావేశం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ మాట్లాడుతూ మీ గ్రామంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ,గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పనలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి ఏపూరి దాలయ్య, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు, నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశ్వరరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ, గరిమెళ్ళ రాంబాబు ,మల్లాది రాము, ఘంటచంద్రశేఖర్, శ్రీనివాస రావు,నాగరాజు, యూనిట్ ఇంచార్జి పెండ్లి ప్రకాష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 11న రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సిఎం వర్చువల్‌గా శంఖుస్థాపన



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలోని రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఈనెల 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంఖుస్థాపన,ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ను వర్చువల్‌గా ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. ఈనెల 11వ తేదీన కనిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి 60 పారిశ్రామిక ప్రాజెక్టులు మరియు 51 ఎంఎస్ఎంఈలు ప్రారంభోత్సవంలో భాగంగా ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో 208 కోట్ల రూపాయలతో ఏర్పాటుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ను, నూజివీడు మండలంలో 110 కోట్ల రూపాయలతో ఏర్పాటుకానున్న రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్‌లను ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంఖుస్థాపన చేస్తారన్నారు.చింతలపూడి నియోజకవర్గంలో 20 ఎకరాలలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ పార్క్ ను కూడా ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు.గోద్రేజ్ ద్వారకాతిరుమల మండలంలో ఆగ్రోవెట్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 366 మందికి, నూజివీడు మండలంలో ?రమణసింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్ ఏర్పాటు ద్వారా 1500 మంది యువత ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు.

# నరసాపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నరసాపురం,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థదినోత్సవం సందర్భంగా పట్టణంలోని29వ వార్డ్ అరుంధతిపేట కమ్యూనిటీ హాల్ నందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితి గా 10వ అదనపు జిల్లా న్యాయ మూర్తి ఎ. వాసంతి పాల్గొని మాట్లాడుతూ 1987 లో ప్రజా ప్రయోజనాల కొరకు ఏర్పడిన న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యోద్దేశం అయిన లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం, న్యాయ విజ్ఞాన సదస్సులు వీటి ద్వారా ప్రజలకు కలిగే ఉపయోగాలు నల్సా16 స్కీముల గురించి వివరించారు. లా విద్యార్థులు వారి గ్రామాలలో వీటి ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలి పిల్లలకు మంచి చెడుల గురించి చెప్పాలన్నారు. పోక్సో చట్టం తీవ్రమైన శిక్షలను విధిస్తుంది. అందుకే మైనర్ బాల బాలికలను చాలా జాగ్రత్తగా క్రమ శిక్షణలో పెంచాలన్నారు. ఆర్థికంగా అందరూ వృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విద్యావంతులవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి,బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వి.నాగేశ్వరరావు, తహశీల్దార్ ఐవివి సత్యనారాయణ, మున్సి పల్ రెవెన్యూ అధికారి మురళీధర్, సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, ఏ.ఎస్.ఐ సూర్య భాస్కరరావు,లీగల్ సర్వీసెస్ సభ్యులు దానయ్య నాయుడు, సతీష్ కుమార్,చాముండేశ్వరి,ప్రగతి, పద్మజ, శ్రీనివాస్,శిరీష ,కరుణాకర్, వెంకటేశ్వరరావు, ఆనంద్, పారా లీగల్ వాలంటీర్లు విజయ్, శ్యామ్,సాగర్, ప్రభాకర్,వరలక్ష్మి, ప్రతిభ, దుర్గా ప్రసాద్ , 29వ వార్డ్ సంఘ పెద్దలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# గాన గంధర్వుడు ఎస్పీ సుబ్రహ్మణ్యంకు భారతరత్న ఇవ్వాలి





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గాన గంధర్వుడు,పద్మభూషణ్ డాక్టర్ శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రమణ్యం విగ్రహావిష్కరణ ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. బాలు విగ్రహాన్ని ప్రముఖ సినీ గాయకులు,బాలు తనయులు ఎస్పి చరణ్ ఆవిష్కరించారు.గాయకులు, హెడ్మాస్టర్ కుందా శాస్త్రి ఈ విగ్రహాన్ని ఆయన సొంత ఖర్చుతో ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ప్రముఖులు కరాటం రాంబాబు, జెట్టి గురునాధరావు,పోల్నాటి బాబ్జి, కొండ్రెడ్డి కిషోర్,రావూరి కృష్ణ,డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు,ఎంఎస్ రామారావు,షేక్ ముస్తఫా,మేకా ఈశ్వరయ్య, కొప్పాక శ్రీనివాసరావు,పాలపర్తి శ్రీనివాస్,ఈమని శశి కుమార్,టీవీ రామ కృష్ణ,నంబూరి రామచంద్ర రాజు,దాసరి శేషు,పరిమి సత్తిపండు, పెనుమర్తి రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయకులు ఎస్పీ చరణ్‌కు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్థానిక సిద్ధి వినాయక స్వామి ఆలయంలో చరణ్‌తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నారాయణ హై స్కూల్‌లో జరిగిన సభలో పలువురు ప్రముఖులు స్వర్గీయ బాలసుబ్రమణ్యం గాయకుడిగా ప్రపంచవ్యాప్తంగా పేరొందరన్నారు. లిపి లేని భాషలో కూడా ఆయన పాడారని,ఆయనకు భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని కోరారు. బాలు చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలవేసి నివాళులర్పించారు సభలో పలువురు ప్రముఖులు ప్రసంగిస్తూ బాలు గాయకునిగా ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. సొంత సొమ్ముతో బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు శాస్త్రిని అభినందించారు. అనంతరం ఎస్పీ చరణ్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులతో సహా పలు రాజకీయ పార్టీల నాయకులు,కళాకారులు,కళాభిమానులు హాజరయ్యారు. అనంతరం ఆర్కెస్ట్రాతో పాటల సందడి చేశారు.

# ఇఫ్టూ రాష్ట్ర రాజకీయ తరగతులను నిర్వహించిన కార్యకర్తలకు అభినందనలు

**– ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నవంబర్ 1 నుండి 4 వరకు ఏలూరులో జరిగిన ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు,రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతంగా నిర్వహించటంలో ఏలూరు కార్మిక వర్గం, కష్టజీవులు ప్రదర్శించిన చైతన్యం, విప్లవస్ఫూర్తి రాష్ట్ర కార్మికోద్యమానికి ఆదర్శప్రాయమని ఐ.ఎఫ్.ట.యు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మార్కెట్ యార్డులో జరిగిన సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో, దేశంలో పరిస్థితులు వేగంగా మారుతూ, కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ –బిజెపిల ప్రభుత్వం దూకుడుగా తమ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితులలో కార్మిక వర్గానికి రాజకీయ చైతన్యం ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు. ఐ.ఎఫ్.టి.యు. జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్ మాట్లాడుతూ ఏలూరులో నిర్వహించిన రాజకీయ తరగతులు విజయవంతమవ్వటంలో గతంలో ఎంతోమంది చేసిన కృషి ఆనాటి పోరాటాలే దీనికి ప్రేరణగా ఉంటాయని తెలియజేశారు. ఏలూరులో నెక్కలపూడి రామారావు జూట్ మిల్లులో ప్రారంభించిన విప్లవ కార్మిక సంఘం ఆ తరువాత శాఖోపశాఖలుగా విస్తరించి, అనేక కార్మిక సంఘాల స్థాపనకు దోహదపడిందని తెలియజేశారు.సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ మాట్లాడుతూ క్లాసుల సందర్భంగా విస్తృతంగా రాజకీయ ప్రచారం చేయడంతో పాటు ప్రజల నుంచి విరాళాలు




సేకరించిన కార్యకర్తలకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరులో రాజకీయ తరగతులు నిర్వహించటం ద్వారా కార్మిక వర్గం మరింత బలపడితే రేపు అది కార్మిక వర్గానికే ఉపయోగపడుతుందని చెప్పారు.ఇఫ్టూ నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతనజరిగిన ఈ సభలో ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి బద్దా వెంకట్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి సోమయ్య,ఈమని గ్రీష్మ కుమార్, ఎం.నాగరాజు,పలు కార్మిక సంఘాల నాయకులు మంగం అప్పారావు, వీరి నాయుడు, నెహ్రూ బాబు, నూకరాజు సింహాచలం, నాయుడు, విజయలక్ష్మి, అరుణోదయ నగర అధ్యక్షులు పల్లి గంగరాజు, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కె.నాని, మీసాల వెంకటరమణ, తదితరులు మాట్లాడారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి 'కొట్టు'



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమం కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణ రాజు ,మాజీ శాసన సభ్యులు రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం మాజీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ, సత్యనారాయణ మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యం కోసం స్వతంత్ర భారత దేశంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని, ఈ నెల 12వ తేదీన జరగబోయే నిరసన కార్యక్రమంలో నియోజకవర్గం మూడు మండల పరిధిలో ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని విజయ వంతంగా నిర్వహించలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గుండుమొగుల సాంబయ్య, ముప్పిడి సంపత్, కళ్లేపల్లి కృష్ణంరాజు, కనుపూరి ఉదయ్ భాస్కర్, సిర్రపు శాంత కుమార్ పాల్గొన్నారు.

## 11న కౌలు రైతు సంఘం జిల్లా సమితి సమావేశం



ఏలూరు,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా సమితి సమావేశం ఈ నెల 11న మంగళవారం ఏలూరులో జరుగుతుందని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గన్ను వెంకట్రావు, దొంత కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం నవంబర్ 11 మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఏలూరు స్ఫూర్తి భవనంలో జరుగుతుం దన్నారు. సమావేశానికి ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్రంలో సుమారు 3వేల మంది కౌలు రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఏపీ కౌలు రైతు సంఘం ముద్రించిన బుక్ లెట్లను విడుదల చేయటం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే జిల్లాలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యక్రమం రూపొంది ంచడం జరుగుతుందని గన్ను వెంకట్రావు,దొంత కృష్ణ తెలిపారు.

## ప్లాస్టిక్ సామాన్ల గిడ్డంగిలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. కొంకిమళ్ల రాజకుమారి కి చెందిన బిల్డింగ్ లో శంకర చౌదరి అనే మార్వాడి మర్చంట్ ప్లాస్టిక్ సామాన్లు,తదితర వస్తువులు బిల్లింగ్ గోడౌన్ గా వాడుకొని వ్యాపారం చేస్తున్నారు. కరెంటు షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదవశాత్తు గోడౌన్ లో మంటలు చెలరేగి విపరీతమైన పొగరావడంతో స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు.ఫైర్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు.అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయల విలువైన సామగ్రి ధ్వంసమైనట్లు తెలిసింది.సమాచారం తెలుసుకున్న సీఐ ఎంవి సుభాష్ ఎస్ ఐ లు వీర ప్రసాద్,కుటుంబరావు సంఘటన స్థలానికి వచ్చి అగ్ని ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు. గాలి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని పలువురు భావిస్తున్నారు.

# శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం





**– అతిథిగా హాజరైన మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్గా రేపాక ప్రవీణ్ భాను, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచారామ క్షేత్రాలలో ఒకటైన క్షీరా రామం అలాగే అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం పదవి పొందినవారు బాధ్యతగా పనిచేయాలని అన్నారు,ఆర్యవైశ్యులు ఎక్కువగా ఉండడం సేవా తత్పరులతో ఉండడమే అని మంత్రి అన్నారు, ఎంతోమంది విద్యార్థులకు భోజనాలు పెట్టించడం అనేక సత్రాలులో జరుగుతున్నాయి దేనికి కారణం ఆర్యవైశ్యులే అన్నారు,అదేపల్లి సత్య నారాయణమూర్తి, రైస్ మిల్లు అమ్మి కాలేజీకి నెలకొల్పడం,అలాగే ప్రభుత్వ హాస్పటల్ ఆర్య వైశ్యులు ఇచ్చారని సందర్భంగా గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బంగారు ఉష రాణి,పాలకొల్లు ఏ.యం, సీ చైర్మన్ కోడి విజయభాస్కర్, క్షీరామ లింగేశ్వర స్వామి దేవస్థానం. చైర్మన్. మీసాల రామచంద్రరావు ,బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్,నాళం బాపరాజు,ఛాంబర్ ఆఫ్.కామర్స్ అధ్యక్షులు కార్మూరు నరసింహారావు, ఉన్నమట్ల కపర్ది, తులా రామలింగేశ్వర రావు,కర్నేన గౌరునాయుడు, రోజారామణి, పెచ్చెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా వ్యాప్తతంగా పిజిఆర్ఎస్

**– ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం నేడు 10న కలెక్టరేట్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఆదరణ పథకం బీసీలకు వరం

## : కో - ఆర్డినేటర్ సూర్య భాస్కర్ రావు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** బీసీ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆదరణ పథకం బీసీలకు వరంగా నిలుస్తుందని రాష్ట్ర దే ఎా ం ∩ అభ్యుదయ సేవా సంఘం రాజకీయ విభాగం కో ఆర్డినేటర్ అల్లాడ సూర్య భాస్కర్ రావు అన్నారు.ఆదివారం మార్టేరులో ఆయన మాట్లాడుతూ చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, పనిముట్లు పంపిణీ, నేతన్న భరోసా వంటి పథకాలను వీలైనంత త్వరగా అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

చేనేత వృత్తిని ప్రోత్సహించే క్రమంలో నారా వారి కుటుంబం చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్గా నిలవడం ఎంతో శుభ పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. చేనేత వృత్తి పునరుజ్జీవనంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని సూర్య భాస్కర్ రావు నమ్మకం వ్యక్తం చేశారు.

# వసతి గృహా విద్యార్థులు కష్టపడి చదవాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి





**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు పట్టణం 13వ వార్డు ఇరగవరం రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహమును ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షలు ప్రత్యేక నిధులతో హౌసింగ్ కార్పొరేషన్ పర్యవేక్షణలో హాస్టల్ లోపల ఫ్లోరింగ్ చేయించి ఫౌండేషన్ ఎత్తు, టైల్స్ నిర్మాణము చేసి ఆధునీకరించిన పనులను జిల్లా కలెక్టర్ నాగరాణి పరిశీలించారు. వసతి గృహం విద్యార్థినులతో ఆమె మాట్లాడారు. గతంలో వర్షము కురిస్తే వర్షము నీరు హాస్టల్ లోపలికి వచ్చేదని దానితో మేము చాలా ఇబ్బంది పడేవారు మనీ హాస్టల్ ఫ్లోరింగ్ చేయించి టైల్స్ నిర్మాణము వంటి పనులు ఆధునీకరణ చేయడం వలన వర్షపు నీరు లోపలికి రావటం లేదని మాకు శుభ్రముగా ఉందని కలెక్టర్ వద్ద విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని అభినందిస్తూ, చేపట్టిన పనులపై సంతృప్తినే వ్యక్తం చేశారు. త్వరలో డైనింగ్ హాలు నిర్మాణం పనులు పూర్తిచేయాలని తెలిపారు.వసతి గృహంలోని మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన పెడుతున్నారా, ఆహారం రుచిగా ఉంటుందా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, టాయిలెట్స్, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. హాస్టల్ ప్రాంగణమంతా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ సందర్భంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చియ, తహసిల్దార్ అశోక్ వర్మ, ఏ.ఎస్.డబ్ల్యూ టివిడి ప్రసాద్, వసతి గృహం అధికారి వై.అరుణ, అన్వర్ , తదితరులు ఉన్నారు.

# యూఏఈ శెట్టిబలజ ఐక్య సంఘంచే ఎమ్మెల్యే పితానికి ఘన స్వాగతం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**యునైటెడ్ అమెరికన్ యమరేట్ ( దుబాయ్)లో కార్తీక వన సమారాధన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారా యణకు ప్రవాసాంధ్రులు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళం వినిపించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను ప్రవాసాంధ్రలో అభినందించారు. ఈనెల 12వ తేదీన శెట్టిబలిజ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్తీక్ వన సమారాధన కార్యక్రమం హాజరు కానున్నారు.

# పేకాట శిబిరం పై దాడి : ఆరుగురి అరెస్టు



**నిడమర్రు,మేజర్ న్యూస్ :** పేకాట శిబిరం పై నిడమర్రు ఎస్ఐ, ఎస్.ఎన్.వి.వి. రమేష్ ,సిబ్బందితో కలిసి విన్నమిల్లి గ్రామంలోని మెరుపు దాడి చేసి,ఆరుగురుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 64 వేలు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై నిడమర్రు మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ పోలీసులు దాడులు నిర్వహించారు.నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ రజనీ కుమార్ ఆధ్వర్యంలో, నిడమర్రు ఎస్ఐ ఎస్.ఎన్.వి.వి. రమేష్ సిబ్బందితో కలిసి విన్నమిల్లి గ్రామంలోని ఒక పేకాట శిబిరంపై మెరుపు దాడి చేశారు. ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ నిడమర్రు మండల ప్రజలకు కీలక హెచ్చరికలు,సూచనలు చేశారు. నిడమర్రు మండల పరిధిలో ఎవరైనా పేకాట, కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారుమూల ప్రాంతాల్లో జరిగే అక్రమ కార్యకలాపాల నిర్మూలన కొరకు, ఇకపై డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ నిఘా పెంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో పోలీసులకు ప్రజలు తప్పక సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ఆ సమాచారాన్ని వెంటనే డయల్ 112కు గానీ, నేరుగా నిడమర్రు ఎస్ఐ ఫోన్ 9440796657కు అందించాలని కోరారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలి

**– ఎమ్మెల్యే కామినేనికి వినతి**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** వీరబ్రహ్మేంద్రస్వామి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ వారి కార్యాలయాల్లో సంఘ సభ్యులు వినతిపత్రం సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా, కాలజ్ఞానం సృష్టికర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కైకలూరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తుపాకుల సోమాచారి, ఉపాధ్యక్షులు సుబ్బారావు, మండవల్లి మండల అధ్యక్షులు వల్లూరి కాళిదాసు, మండవల్లి మండల కోశాధికారి వడ్లమన్నాటి దుర్గాప్రసాద్, సంఘ సభ్యులు సింహాద్రి సత్యనారాయణ, పట్నాల కొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.